క్లుప్తంగా

పదో తరగతి మోడల్ పరీక్షను జయప్రదం చేయండి

చీమకుర్తి: యూటీఎఫ్ సహకారంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నిర్వహించనున్న పదో తరగతి మోడల్ పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. చీమకుర్తిలోని గౌతమి డిగ్రీ కాలేజీలో జిల్లాస్థాయిలో మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా పాల్గొనాలని కోరారు.

క్యాటిల్ షెడ్లు ప్రారంభం

సంతనూతలపాడు: మండలంలోని మైనంపాడు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సౌజన్యంతో 90 శాతం సబ్సిడీతో నిర్మించిన గోకులాల క్యాటిల్ షెడ్‌ను సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. రూ.1,85,000 వ్యయంతో క్యాటిల్ షెడ్ నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.రమణ, ఉప సర్పంచ్ జీ సుబ్బారావు, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కే వాసంతి, పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గుడిపాడులో రెండు గోకులం షెడ్లు, గుమ్మలంపాడులో ఒక షెడ్డును ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు.

రేపు ముగ్గుల పోటీలు

సంతనూతలపాడు: స్థానిక చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం ఒంగోలు లక్కీ షాపింగ్ మాల్ సౌజన్యంతో సంతనూతలపాడు వాసవీ క్లబ్, వాసవీ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు వాసవీ మహిళా అధ్యక్షురాలు చలువాది చంద్రావతి, వాసవీ క్లబ్ అధ్యక్షుడు వేమూరి వెంకట శేషారావు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి నాలుగు బహుమతులుగా విలువైన చీరలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ముందుగా నమోదు చేసుకున్న 30 మందికి 300 రూపాయల విలువ చేసే కన్సొలేషన్ బహుమతులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు 9494125803 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మారంకు సోషల్ సర్వీస్ అవార్డు



అవార్డు అందుకుంటున్న మారం వెంకారెడ్డి

చీమకుర్తి: ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డికి డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డు లభించింది. పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ వారు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వారు సంయుక్తంగా ఈ అవార్డు అందించారు. శుక్రవారం చెన్నైలో అవార్డుతో పాటు ప్రశంసపత్రాన్ని యూనివర్శిటీ ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నట్లు మారం తెలిపారు. మారం వెంకారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరఫున తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తుగా ఈ అవార్డు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. అవార్డు అందుకున్న సందర్భంగా మారం వెంకారెడ్డిని కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్యాధికారి

ఒంగోలు సిటీ: ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా క్యాలెండర్‌ను జిల్లా వైద్యాధికారి టి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లును ఫార్మసీ ఆఫీసర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవికిరణ్, ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.సూర్యప్రగతి, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణమంజరి, కోశాధికారి వెంకటరావు, జిల్లాలోని ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో కమిషనర్ పర్యటన

ఒంగోలు సబర్బన్: నగరంలోని పలు డివిజన్లలో కమిషనర్ వెంకటేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలి

చీమకుర్తి: కార్మికులు గతంలో చేసిన సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ నాయకులు పూసపాటి వెంకట్రావు, పల్లాపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆ మేరకు శుక్రవారం చీమకుర్తిలోని అంబేడ్కర్ నగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. వారికి మద్దతుగా సీఐటీయూ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

గోవిందా హరి గోవిందా..



ఒంగోలులో ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తున్న ప్రసన్నచెన్నకేశవస్వామి



ఒంగోలులోని శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం క్యూ కట్టిన భక్తులు

- భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు
- స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాల్లో క్యూ కట్టిన భక్తులు
- మార్మోగిన గోవింద నామస్మరణ

ఒంగోలు మెట్రో: ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పండుగ సందర్భంగా గోవింద నామస్మరణ మార్మోగింది. ఒంగోలు నగరంలోని వివిధ దేవస్థానాలల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచే స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున క్యూలైన్లలో బారులుదీరారు. నగరంలోని ఆలయాలన్నింటినీ శాస్త్రోక్తంగా శుద్ధిచేసి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ఉత్తర ద్వారంలో భక్తుల దర్శనం కోసం ప్రతిష్ఠించారు. గరుఢ వాహనంపై బ్రహ్మాండనాయకుడిని కనులారా భక్తులు దర్శించుకుని పరవశించిపోయారు. భారీగా తరలివచ్చిన భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయాలను తెరిచి ఉంచారు. ఆలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు, పోలీస్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. శీఘ్రదర్శనం పేరిట రుసుముతో కూడిన ప్రత్యేక క్యూ లైన్లను ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఒంగోలులోని కొండమీద శ్రీగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, స్థానిక పీవీఆర్ గర్ల్స్ హైస్కూల్ వద్ద గడియారంవారివీధిలో అనంత కోదండ రామస్వామి మందిరంలో, మంగమూరు రోడ్డు ఐశ్వర్యనగర్‌లో శ్రీ భగవాన్ మురళీకృష్ణ దేవాలయంలో, కేశవస్వామిపేటలోని ప్రసన్నచెన్నకేశవ స్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో, సత్యనారాయణపురం దిబ్బల రోడ్డు రైతుబజార్ దగ్గర అనంత కోదండ రామస్వామి దేవస్థానంలో, సమతానగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, గోపాల్‌నగరంలోని మురళీకృష్ణ దేవాలయంలో, బాపూజీ కాంప్లెక్స్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, ఒంగోలు మర్రిచెట్టుకాలనీలోని పొలిమేర అభయాంజనేయస్వామి దేవస్థానంలో, రంగారాయుడు చెరువు దగ్గర శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



శ్రీగిరి ఆలయంలోని క్యూలో భక్తులకు గోవింద నామాలు పెడుతున్న బాలిక



ఒంగోలు శ్రీగిరిలో వెంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకుంటున్న భక్తులు



సంతపేట షిరిడీ సాయిబాబా మందిరంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

సంతనూతలపాడు నియోజకవర్గంలో...



సంతనూతలపాడు : పూజలందుకుంటున్న కళ్యాణ వెంకటేశ్వరస్వామి మూలవిరాట్



నాగులుప్పలపాడు : స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకుడు, దర్శించుకుంటున్న భక్తులు



సంతనూతలపాడు : స్వామివారిని ఊరేగిస్తున్న గ్రామస్తులు

సంతనూతలపాడు: నియోజకవర్గంలోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడులను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు పి.అజయ్‌బాబు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏ చెంచురత్నం, సెక్రటరీ శిఖాకొల్లి వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ జి.శరత్‌బాబు తదితరులు పర్యవేక్షించారు. రెడ్డిగారిబజారులోని వెన్నపూస వేణుగోపాల్‌రెడ్డి ఇంటి వద్ద శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. చెన్నకేశవస్వామి ఆలయం, త్రిపురాంతకస్వామి ఆలయాల అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో పూజారులు పి.చంద్రాచార్యులు, డి.రమణాచార్యులు, వి.నాగసాయికృష్ణశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కోదండ రామస్వామి ఆలయంలో ఉత్తర ద్వారంలో భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామికి గ్రామోత్సవం నిర్వహించారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: మండలంలోని గ్రామాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హరేరామ సంకీర్తనలతో దేవాలయాలు మార్మోగాయి. ఉప్పుగుండూరులో శ్రీవేణుగోపాలస్వామి ఆళ్వారాజుల దేవస్థానంలో పూజారి దీవి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో భక్తుల దర్శనార్థం స్వామివారిని ఉత్తర ద్వారంలో ప్రతిష్ఠించారు. అనంతరం అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. చదలవాడ శ్రీరఘునాయకస్వామి దేవస్థానంలో ఈవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. కనుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు. అద్దంకి కోర్టు జడ్జి సింగయ్య దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు నాగులప్పలపాడు, చదలవాడ దేవస్థానాలను సందర్శించారు. చదలవాడ ఆంజనేయస్వామి దేవస్థానంలో సర్పంచ్ దాసరి వరప్రసాదు ఆధ్వర్యంలో హరేరామ సంకీర్తన నిర్వహించి అన్నదానం చేశారు. అమ్మనబ్రోలులోని దేవస్థానాల్లో ఈఓ దామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, నాగులుప్పలపాడులో ఈఓ సుబ్బారావు ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో...

ఒంగోలు సిటీ: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో శ్రీవారు, అమ్మవార్లు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆస్థాన అర్చకుడు శ్రీమాన్ వెంకటహరి కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి మహామండపంలో సామూహిక సత్యన్నారాయణ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారి మండపంలో గోదాదేవి సమేత శ్రీరంగనాథస్వామికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, పాశురం సమర్పణ, తిరుప్పావై, విష్ణుసహస్ర నామపారాయణ నిర్వహించారు. అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ, హరికృష్ణశర్మ, ఉభయదాతల ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.



చీమకుర్తి హరిహరక్షేత్రంలో పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

20 నుంచి వేములపాడులో రీసర్వే

సంతనూతలపాడు: మండలంలోని ఎం.వేములపాడు గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి రీసర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి తెలిపారు. శుక్రవారం వేములపాడు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు, రైతులు అందుబాటులో ఉండి భూముల రికార్డులను సర్వే బృందానికి చూపించి రీ సర్వే చేయించుకోవాలని తహసీల్దార్ సూచించారు. భూముల సమస్యలను సర్వే బృందానికి తెలియజేయాలన్నారు. తప్పులు లేకుండా రీసర్వే చేయించుకోవాలని కోరారు. అనంతరం రీ సర్వేపై వేములపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్వోలు ఎం.శ్రీనివాసులు, షేక్ ముంతాజ్, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కొలచనుగుడు గ్రామంలో...

మద్దిపాడు: మండలంలోని కొలచనుగుడు గ్రామంలో రీసర్వేపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. నిషేధిత భూములపై ప్రభుత్వం న్యాయపరమైన సలహాలు తీసుకుని సంబంధిత రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే చేస్తారని చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ రైతుల భూముల్లో కొన్ని అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



దేవరపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య, సిబ్బంది



వేములపాడులో మాట్లాడుతున్న తహసీల్దార్

దేవరపాలెంలో రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్

చీమకుర్తి రూరల్: మండలంలోని దేవరపాలెం సచివాలయం పరిధిలో రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్‌ను తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య శుక్రవారం ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్‌పై ప్రజలకు అవగాహన కోసం రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని సచివాలయ సర్వేయర్లు, ఎంపీటీసీ, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాదాసీదాగా కొత్తపట్నం మండల పరిషత్ సమావేశం

కొత్తపట్నం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని మండలంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీకృష్ణారెడ్డిని ఆదేశించారు. మోటుమాల, కొత్తపట్నం రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 132/33 సబ్‌స్టేషన్ పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. పింఛన్లను పరిశీలిస్తున్నామని, అనర్హులను తొలగిస్తామని తెలిపారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో సర్వే చేసి ప్రజలకు 5,199 సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల్లో ఎన్ని పరిష్కరించారు.. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో తెలపాలని తహసీల్దార్ మధుసూదన్‌రావును కోరారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్, ఎంపీటీసీ సభ్యుడు ఆళ్ల రవీంద్రరెడ్డి, ఇరిగేషన్ ఏఈ మధుసూదన్‌రావు, ఎంపీడీవో శ్రీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మిశారద, ఎంపీటీసీ సభ్యులు రామలింగం వెంకట్రావు, ఉప్పుటూరి కోటేశ్వరరావు, ఎం.శాంతారావు, గుడి అరుణ, వాయల సుజాత, పురిణి వెంకట్రావు, ఎంఈవోలు తులసి, పద్మావతి, డాక్టర్లు వైష్ణవి, నవీన్‌రెడ్డి, ఏవో అజయ్, పశువైద్యాధికారి శోభ, ఏపీవో రత్నజ్యోత్స్న, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బంగారు బాల్యంపై సమీక్ష సమావేశాలు

సంతనూతలపాడు: బంగారు బాల్యంపై నియోజకవర్గంలోని మూడు మండలాల్లో శుక్రవారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో బంగారు బాల్యం ప్రోగ్రెస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని, బాల కార్మికులుగా కొనసాగరాదని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా నివారణకు తీసుకున్న చర్యలపై సమావేశంలో సమీక్షించారు. డ్రాపవుట్ల నివారణకు తీసుకున్న చర్యలపై సమావేశంలో చర్చించారు. ఎంపీపీ బుడంగుంట విజయ, ఎంఈఓ డి.వెంకారెడ్డి, ఈవోఆర్డీ ఎం.రమణమ్మ, వెలుగు ఏపీఎం బాబూరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.నాగలక్ష్మి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో...

మద్దిపాడు: బంగారు బాల్యం మండల స్థాయి కమిటీ సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దారు సుజన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. మండల పరిషత్ కార్యాలయ అధికారి వరప్రసాద్, ఈఓపీఆర్డీ రఘుబాబు, సీహెచ్‌ఓ రజితకుమారి, అధ్యక్షులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో...

నాగులుప్పలపాడు: బాల్యవివాహాల నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యతని డీఎల్‌డీఓ, ఎంపీడీఓ మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యం, మిషన్ శక్తికి సంబంధించిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్, ఎంఈఓలు రవి, రమణయ్య, నాగులుప్పలపాడు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఒనారియల్ తదితరులు పాల్గొన్నారు.



సంతనూతలపాడులో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో సురేష్‌బాబు

కోలాహలంగా సంక్రాంతి సంబరాలు



నగరపాలక సంస్థ కార్యాలయంలో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులిస్తున్న మేయర్, కమిషనర్



ఏకేవీకే కళాశాలలో గోతాములో పరుగుపందెంలో పాల్గొన్న విద్యార్థులు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. నగరంలోని 70 వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

ఏకేవీకే కళాశాలలో...

ఒంగోలు సిటీ: నగరంలోని ఏకేవీకే కళాశాలలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో శుక్రవారం సంక్రాంతి ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ అనీల్‌రెడ్డి పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
2వ లైన్, భాగ్య నగర్, ఒంగోలు-523001,
☎ 08592-280410, 8332997013

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 13.02.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 13-02-2025, ఉ॥ 11.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములకు తేది: 12.02.2025, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, కలుజువ్వలపాడు బ్రాంచ్ (13689), ఫోన్: 9440905274

1 ఋణగ్రహీత: శ్రీ బండారు వెంకట నారాయణ, తండ్రి: శ్రీ సుబ్బయ్య, శ్రీమతి బండారు రమాదేవి, భర్త: శ్రీ బండారు వెంకట నారాయణ, హామీదారు: శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి: శ్రీ పెద్దన్న.
తేది. 31.12.2024 నాటికి బకాయి మొత్తం: రూ.22,52,693/- + తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, పొదిలి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం మండలం, రాయవరం గ్రామం, రాయవరం పంచాయితీ, రైల్వే స్టేషన్ రోడ్డు, దుర్గమ్మ కాలనీ, రామాలయం దగ్గర, సర్వే నెం.77/4 నందు 451.00 చ॥గ॥ స్థలం మరియు అందులోని అసంపూర్తిగా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: రైల్వే స్టేషన్ రోడ్డు, దక్షిణం: తమ్మిశెట్టి పెద్దన్న & గోగులదిన్నె రస్తా, పడమర: రస్తా, ఉత్తరం: కుంచల వెంకటయ్య & తమ్మిశెట్టి వెంకట రత్నం.

రిజర్వు ధర: రూ. 80,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 8,00,000/-

కెనరా బ్యాంక్, గుండ్లపల్లి బ్రాంచ్ (13701), ఫోన్: 9493548214

2 ఋణగ్రహీత(లు): M/s ఆర్ కె పేపర్ ప్లేట్స్ & పీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి అమర్తపూడి రజనీ కుమారి, భర్త: సిహెచ్. కోటయ్య. హామీదారు: శ్రీ చంద్రపాటి కోటయ్య, తండ్రి: సిహెచ్ వినురత్నం.
తేది. 31.12.2024 నాటికి బకాయిమొత్తం: రూ. 13,65,129/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం జిల్లా రిజిస్ట్రేషన్, అద్దంకి ఎస్ఆర్ఓ., జె. పంగులూరు మండలం, రేనంగివరం గ్రామ పంచాయితీ, సర్వే నెం. 129/1, 129/1A, 129/1B, 129/1D బ్లాక్ నెం.A, నమీప డోర్ నెం: 2-20, ప్లాట్ నెం.17 & 18 కలిగిన 385.77 చ॥గ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: 20' వెడల్పు బజారు – 62 అ॥, దక్షిణం: కనమర్లపూడి సుబ్బారావు మొ. వారి స్థలం – 56 అ॥, పడమర: బత్తిన కన్యాకుమారి ప్లాట్ నెం.16 – 62 అ॥, ఉత్తరం: 24' వెడల్పు బజారు – 56 అ॥.

రిజర్వు ధర: రూ. 41,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 4,10,000/-

కెనరా బ్యాంక్, సింగరాయకొండ బ్రాంచ్ (13661), ఫోన్: 9440905297

3 ఋణగ్రహీత(లు): M/s SLB గ్లాస్ వర్క్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి రాటవర్తి శివ కుమారి. హామీదారు: శ్రీ బండిటి కోటేశ్వరరావు, తండ్రి: చెన్నయ్య
తేది. 31.12.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 5,33,924/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, సోమరాజుపల్లి రెవిన్యూ గ్రామం, సింగరాయకొండ గ్రామపంచాయితీ, జిటిఆర్ రోడ్డు, డోర్ నెం.5-18 (పాత నెం: 8-130) – HT అసెస్‌మెంట్ నెం: 1179/2012, ప్లాట్ ఏరియా 115 1/2 చ॥గ॥ లేదా 97.02 చ॥మీ॥ భూమి మరియు అందులోని టిన్ షీట్ రూఫ్ భాగం 205 చ॥అ॥ + 86 చ॥అ॥ ఆర్‌సిసి రూఫ్ + 49 చ॥అ॥ ఏసిసి షీట్ రూఫ్ బాత్‌రూమ్ భాగం, అన్ని ఫిట్టింగులతో నిర్మించిన బిల్డింగ్. హద్దులు: తూర్పు: పట్నాయి వెంకట సుబ్బమ్మ ఇల్లు, పడమర: కూనపరెడ్డి యానాది స్థలం, ఉత్తరం: జిటిఆర్ రోడ్డు – పంచాయితీ బజారు, దక్షిణం: పోలీస్ స్టేషన్ స్థలం.

రిజర్వు ధర: రూ. 45,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 4,50,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08592-280410, 8332997013.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray).
వెబ్‌పోర్టల్ https://ebkray.in, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/ 8160205051.
ఇ-మెయిల్: support.ebkray@psballiance.com / support.ebkray@procure247.com

తేది: 07.01.2025, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్